# దేవుడు వరమిచ్చిన పూజారి వరమియ్యని చందంగా గృహ జ్యోతి పథకం

**ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేయని అధికారులు**

**అధికారుల నిర్లక్ష్యం వల్ల కుప్పలు తిప్పలుగా కరెంట్ బిల్లులు**

**బిల్లులు కట్టకుంటే కరెంటు కట్ చేస్తామంటున్న ట్రాన్స్కో అధికారులు**

**ఎడిట్ కి 5 6 వందలు దరఖాస్తులు వచ్చాయని ఎడిట్ ఆప్షన్ వస్తే ఆన్లైన్ చేస్తామన్న మున్సిపాలిటీ అధికారులు**

**జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎడిట్ ఆప్షన్ ఇచ్చి ఆన్లైన్ చేయించి గృహజ్యోతి పథకం గుర్తింపజేయాలని లబ్దిదారులు కోరిక**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే బ్యూరో డిసెంబర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పంచాయతీ పరిధిలోని గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు లోపు కరెంటు బిల్లు వస్తే బిల్లు కట్టకుండా మాఫీ చేస్తామన్న ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు అధికారులు నిర్లక్ష్యం వలన ఆన్లైన్ చేయకపోవడం వేలకు వేలు బిల్లులు వస్తున్న పరిస్థితి ఒకవైపు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారులకు ఆన్లైన్లో అప్డేట్ కాకపోయినా కూడా బిల్లులు కట్టనవసరం లేదని ట్రాన్స్కో అధికారులు చెబుతున్నప్పటికీ అదే అధికారులు నిర్ధాక్షణంగా కరెంటు స్తంభాలు ఎక్కి సమయం ఇవ్వమని అడిగినా కూడా నిర్ధాక్షణంగా కరెంటు కట్ చేసి చీకటిలో ఉంచుతున్న పరిస్థితి ప్రజలకు కలిగింది కరెంట్ బిల్లు కట్టకపోతే కరెంటు కట్ చేస్తామని కరెంటు వారు ఇబ్బంది పెడుతున్నారని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు ప్రభుత్వం 6 గ్యారెంటీలలో గృహజ్యోతి పథకం పేదవారికి చీకటి పథకంగా మారిందని పేదవారు ఆవేదన చెందుతున్నారు కరెంటు బిల్లు 200 లోపు యూనిట్లు వస్తే మాఫీ చేస్తామన్న ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వలన వేలకు వేలు కరెంటు బిల్లు వస్తుందని కరెంట్ బిల్లు కట్టకపోతే కరెంటు కట్ చేస్తామని కరెంట్ అధికారులు భయాందోళన గురిచేస్తున్నారని ఇటీవల విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ నగర్ ప్రాంతంలో బిల్లులు కట్టకపోతే నిర్దాక్షిణంగా కరెంటు కట్ చేశారని రామ్ నగర నివాసులు ఆందోళన చెందుతున్నారు జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి దేవుడు వరమిచ్చిన పూజారి వరమినట్టుగా చందంగా ఉందని 200 లోపు వచ్చే కరెంటు బిల్లుకు పథకం వర్తింపజేయాలని జిల్లా కలెక్టరుకు స్థానిక ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ప్రాధేయపడుతున్నారు

## ఘనంగా గురజాడ వర్ధంతి..

నెల్లూరు, డిసెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకుని బాలాజీ నగర్ లోని శ్రీ వేణుగోపాల స్వామి నగర పాలక సంస్థ పాఠశాల లో గురజాడ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "దేశమును ప్రేమించు మన్న గురజాడ" అనే కార్యక్రమాన్ని మురిగిపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నీ బలోపేతం చేయండి

**తాతా మధు, రేగా కాంతారావు**

భద్రాచలం, డిసెంబర్ 01 (వాయిస్ టు డే ) కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా విఫలమైందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని, బి ఆర్ ఎస్ పార్టీ నీ బలోపేతం చేయాలనీ వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో జరిగిన విస్తృతస్థాయి సమావేశం లో వారు మాట్లాడారు. పార్టీని అన్ని వార్డులలో తిరిగి బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై వార్డుల వారీగా ప్రజా సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ఆ అధ్యయనం ద్వారా గుర్తించిన ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలనీ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని వారు విమర్శించారు. ముఖ్యమంత్రి పరిపాలన వదిలి ఢిల్లీ చుట్టూ తిరగడానికే కి సమయం కేటాయిస్తున్నారని బిఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ ప్రసంగించారు. బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, నాయకులు అయినాల రామకృష్ణ, అంబటి కర్ర కృష్ణ, పడిసిరి శ్రీనివాస్, ప్రదీప్, కొండవీటి థామస్, బద్ది బాబి, అనిల్ కుమార్, జైలో ప్రసాద్ పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన కొత్తగూడెం జట్టు.

భద్రాచలం, డిసెంబర్ 01 (వాయిస్ టు డే ). భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఫుట్ బాల్ టోర్నమెంట్ లో కొత్తగూడెం జట్టు విజేత గా నిలిచింది. భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు బండారు చలపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగిన టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో భద్రాచలం మహేష్ మెమోరియల్ జట్టు, కొత్తగూడెం జట్టు తలపడ్డాయి. ఈ పోటీ లో 1-0 తేడాతో కొత్తగూడెం జట్టు విజేతగా నిలిచింది.



## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి..!

**: సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.**



భద్రాచలం, డిసెంబర్ 01 ( వాయిస్ టు డే ). భవన నిర్మాణ కార్మికులకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందించాలనీ సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. స్థానిక సిఐటియు కార్యాలయం లో ఆదివారం జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఎం. బి. నర్సారెడ్డి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధులను సక్రమంగా కార్మికులకు అందజేసే దాంట్లో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ కార్డులు పొందలేకపోతున్నారని అన్నారు. లేబర్ ఆఫీసర్లకు గతంలో లాగా సరైన అధికారాలు లేకపోవడం వలన కేవలం పేరుకు నామమాత్రంగానే లేబర్ ఆఫీసర్లు ఉండటం వలన కార్మికులకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కేటాయించినటువంటి నిధులను వారికి అందజేయాలని వాటిని వేరే మార్గాల ద్వారా వేరే వాటికి ఉపయోగించకుండా భవననిర్మాణ కార్మికులకి అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ విధానాల అవలంబించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులతో ఆందోళనలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజల రక్షనే మన కర్తవ్యంగా పనిచేయాలి

**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

మందమర్రి డిసెంబర్ 1 (వాయిస్ టుడే): ప్రజల రక్షనే మన కర్తవ్యం గాపనిచేయాలని,బెల్లంపల్లి ఏసీబీ రవికుమార్ అన్నారు. మందమర్రిలో ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని మందమర్రి సర్కిల్ కేటాయించబడిన 23 మంది పోలీస్ కానిస్టేబుళ్ళ కు ఆదివారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి నూతన కానిస్టేబుల్ లను ఉద్దేశించి మాట్లాడుతూ విధుల పట్ల అంకిత ఉండాలని,విధులు నిర్వర్తించే క్రమంలో ఎటువంటి,రాజీపడకూడదని అన్నారు . శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర పోషించాలని,ప్రజల రక్షణ మన కర్తవ్యం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సి.ఐ శశిధర్ రెడ్డి ,ఎస్సై రాజశేఖర్,కాజీపేట ఎస్సై ప్రవీణ్, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, దేవపూర్ ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.




## ఆటలను బహుమతుల కోసం కాకుండా ఇష్టంతో ఆడుకుంటాం

**సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం**

**2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) కొత్తగూడెంలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి రామచంద్ర డిగ్రీ కళాశాల వరకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన 2కే రన్ లో కలెక్టర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు, విద్యార్థులు, వాకర్స్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ. ఆటలను ఎదో బహుమతులు కోసమని కాకుండా మనం ఎంతో ఇష్టంతో ఆడుకుంటామని అన్నారు. నాకు బాల్యంలో ఆటల పట్ల అమితాసక్తి ఉండేదని చెప్పారు. ప్రజలకు,యువకులు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందనన్నారు .ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని అన్నారు.. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాగ సీతారాములు, వివిధ అసోసియేషన్ల సభ్యులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మద్ది ఆలయంలో సువర్చలా హనుమద్ కల్యాణం

**ముగిసిన కార్తీకమాసోత్సవాలు..**



జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని గురవాయి గూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీకమాసోత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే స్వామివారి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఉదయం 4.00 గంటలకు నిత్య అర్చన, తోమాలసేవ, ఉత్సవమూర్తులకు విశేష అష్టోత్తర పూజలు చేసిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. కార్తీకమాసం చివరి రోజు మరియు ఆదివారంకావడంతోకార్తీకమాసోత్సవాలలో భాగంగా శ్రీస్వామివారి ఆస్థాన మండపం లో ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీస్వామి అమ్మవార్లను ఆశీనులను చేసి, అర్చక స్వాములు వైఖానస ఆగమ శాస్త్ర బద్దంగా శ్రీ సువర్చలా హనుమద్ కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు శ్రీస్వామివారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు, వాహన పూజలను నిర్వహించారు. భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయం వద్ద భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. మద్యాహ్నం 1.00 గంట వరకు శ్రీసామివారి దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,47,362 రూపాయి లు సమకూరింది. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని విధాల సహకరించిన వారందరికీ ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్వీ. చందన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు యధావిధిగా "పీజీఆర్ఎస్ 'మీ కోసం"

**- జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



రాజమహేంద్రవరం, డిసెంబర్1(వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సోమవారం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం పి జి ఆర్ ఎస్ - మీ కోసం ద్వారా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. అర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులకి, మునిసిపల్ కమిషనర్లకు, తహసిల్దార్, ఎంపిడివో ఇతర మండల స్థాయి అధికారులకి అందచేయాలని కలెక్టర్ తెలిపారు.

# ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**ఎంపీ సురేష్ శెట్కార్**

**ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**



కామరెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 1 : ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ,ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. కామారెడ్డి జయశంకర్ కాలనీ లోగల ఓంకారేశ్వరాలయంలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథితులుగా వారు హాజరై మాట్లాడారు. ఓంకారేశ్వరాలయంలో షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ శెట్కార్ లుప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మనిషి ఎంత డబ్బు సంపాదించిన తన ఆరోగ్యం కోసం, మనశ్శాంతి కోసం ఆలయాలకు వెళ్లాలన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని హిందూ ఆలయాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా ఓంకారేశ్వర ఆలయానికి తన వంతు సహాయం అందించానని గుర్తు చేశారు. వీరశైవ లింగాయత్ సమాజ్ అభివృద్ధికి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ ఓంకారేశ్వర ఆలయం కు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ అయిన తర్వాత ఓంకారేశ్వర ఆలయం కు మొదటిసారి గా రావడం జరిగిందని ఎంపీ షెట్కర్ అన్నారు. ఓంకారేశ్వర్ ఆలయం కు వీరశైవ లింగాయత్ సమాజం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సురేష్ శెట్కర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు కపిల ప్రభాకర్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ లకు శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గడ్డం హిందూ ప్రియ, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కౌన్సిలర్ , వీరశైవ లింగాయత్ సమాజ్ కార్యదర్శి శివరాములు ఉపాధ్యక్షులు పట్నం శెట్టి శ్రీనివాస్, మదం శెట్టి ఆంజనేయులు, కోశాధికారి ఇంద్రశేఖర్, పటేల్ రాజు, సంగమేశ్వర్, మారుతి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.